
# మసకోసిన మనసు

**టంకాల ఉమామహేశ్వరరావు**

నాకు పెళ్లి అయిన నాలుగేళ్ల తర్వాత, వరుసగా ఓవారం రోజులు దసరా సెలవులు...!అందువలన కాలేజీకి వెళ్లాల్సిన అవసరం లేకపోవటంతో బోర్ అన్పించింది. మొదటి రెండురోజులు మా పాపతో సరదాగా ఆడుకుంటూ గడిపేసాను.

తర్వాత.....బోర్ ఫీలింగ్ మొదలైంది. ఎంతసేపు బుక్స్ చదవను!



ఎంతసేపు టి.వి. చూడను?

నా బుక్స్ రాక్స్ అన్నీ సర్దుతూ కూచున్నాను.

నా పాత డైరీలోంచి ఓ లెటర్..ఫోల్డ్ చేయబడిన లెటర్ టప్‌మని కిందపడింది. ఓపెన్ చేసి చూసాను. ఐదేళ్లక్రితం....కాదుకాదు...ఏడేళ్లక్రితం మాధురి వ్రాసిన లెటర్ అది.

మరోసారి చదువుదామనిపించి మొదలుపెట్టాను.

మొదలు పెట్టబోయేముందు నా శ్రీమతి ఏంచేస్తోందో గమనించాను.తను వాషింగ్‌మెషిన్‌లో బట్టలు వేస్తోంది. సరే....ఇంకో గంటవరకు తను వచ్చే ప్రమాదమేమీ లేదని నిర్ధారించుకుని మొదలుపెట్టాను.

ఎర్రెర్రని కాగితంపై నీలిరంగు అక్షరాలు....

ప్రియమైన మీకు,

నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పటానికి ఈ లేఖ వ్రాయటంలేదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాననే అందమైన ఆలోచనను నా మనసులో ముద్రించుకునే అదృష్టం నాకు కల్గిందని తెల్పటానికి వ్రాస్తున్నాను.

గాలికి, నా గది కిటికీకున్న పువ్వుల కర్టెన్ రెపరెపలాడుతూ రవీంద్రనాథ్ టాగూర్ గీతాంజలిలోని మధురాక్షరాలను ఒక్కో గుక్కా చప్పరిస్తున్నపుడూ...

నా టేబుల్‌పైన తాజ్‌మహల్ బొమ్మలోంచి ప్రభాత వేళలో విన్పించే నిశ్శబ్దనాదాలు,

నా హృదయ వీణాతంత్రులను మీటి ప్రతిధ్వనించినపుడు.....

ఒకటి అదృశ్యం కాగానే....మళ్లీ మరోటి....

ఒక్కటంటే...ఒక్కటే...

ఒక్క తేనెరంగు మొటిమ నా ఎర్రని చెక్కిలిపై మొలకెత్తినపుడు, నా చీర కుచ్చిళ్లను ఎంతో జాగ్రత్తగా, వరుసగా పేర్చి దోపుకుంటున్నపుడు, నా కళ్లలో నీ రూపం...ఆ హుందాతనం....ఆ చిరునవ్వు..... మొదలవుతాయి.

బావున్నావా మాధురీ- అంటూ రోజూ పలకరించాలనే ఆశ....

ఏ పనిచేస్తున్నా నెమ్మదితనం లేదు. ప్రతిరోజూ త్వరగా తెల్లారిపోవాలని అనుకుంటాను. సుప్రభాతవేళ, నిశ్శబ్ద దేవాలయ ప్రాంగణంలో నీతో మనసు పంచుకుంటే, నీ గొంతులోంచి వెలువడే స్నేహపు చిలకరింపులు మధురానుభూతులు వింటూ....

గంటలు నిమిషాల్లా...క్షణాల్లా గడిచిపోతుంటే....

నువ్వూ నేనూ తప్ప మరెవ్వరూలేని ఆ స్నేహానందంలో హాయిగా విహరిస్తుంటే..కనీసం అప్పుడైనా హృదయం నెమ్మదిస్తుందేమో....

అలా అయినా ఈ మనసు సేద తీరుతుందేమో అని ఆశ...

తలపుకొస్తే చాలు కళ్లు చెమ్మగిల్లుతున్నాయి.

ఎన్నో రాత్రులు పక్కమీద కూచుని, ఎదురింట్లో నువ్వు చదువుకోవటం చూసాను. చూస్తున్నాను.

రేడియోలో పాట శ్రావ్యంగా మెల్లగా విన్పిస్తుంటే, ఆ చిరు వెలుగులో గట్టిగా ఊపిరి ఆడనివ్వకుండా నిన్ను కౌగలించుకుని.....

నీకర్థం అయ్యేలా ఎలా చెప్పాలి?

నీ జ్ఞాపకాల స్పర్శతో ఓ కన్నీటిచుక్క

ప్రేమ ఎప్పుడు ఎలా మొదలవుతుందో, ఎవరిపైన దేన్ని చూసి పుడుతుందో తెలిస్తే నువ్వు లెటర్ వ్రాయకపోయినా బాధలేదు....అవునూ!

ఒకటి అడుగుతాను. చెప్పు.

లెటర్స్ ఎందుకు వ్రాయటం లేదు? నేనెన్నో లెటర్స్ వ్రాసాను. అందే వుండాలి. అంత బిజీనా? పోన్లే, నీ పని డిస్ట్రబ్ అవుతుందని సరిపెట్టుకుంటాను.ఏ రోజు కారోజు అన్పిస్తుంది, నువ్వు నాతో మాటాడతావని, నన్ను ప్రేమిస్తావని. ఏరోజు కారోజు నిరీక్షణ కొత్తదనాన్ని సంతరించుకుంటోంది ఎందుకో, ఈమధ్య...ఈ నిరీక్షణ భయంకరంగా రూపాంతరం చెందుతుంది. కన్ను అదిరినప్పుడల్లా అవధుల్లేని ఆనందం, అనుకున్నంతగా నా ముఖంలో, నా మాటల్లో ఏదో అలజడి.....

అపరిమితానందం ఒక్కోసారి, మనసుని మూగ చేస్తోంది.

మనిషి స్తబ్దున్ని చేస్తోంది...

నువ్వు నాతో స్నేహం చేసి, మిత్రమా....

ఉదయమంతా నాతో సయ్యాటలాడి, రాత్రి జ్ఞాపకాల జోలమాటలతో నన్ను స్పృశిస్తూ, నిద్రపోవటం ఓ మంచి అనుభూతి.

గాలికూడా ఆశాజ్యోతుల వెలుగులో సతమతవుతున్న అంతరంగిక భావాల సంఘర్షణతో, ఆవేదన వాకిళ్లలో,

ఎగిరిపోతున్న జీవితపుటలపై

అనుభవాల ఇటుకలు జాగ్రత్తగా పేరుస్తూ అభ్యర్థిస్తున్నాను.

చెమ్మగిల్లిన కళ్లు మనసు తడిని తెలుసుకోలేవు మరి. మనసునిండా ఆర్ద్రత వుంటే, ఈ పిచ్చి గుండె తట్టుకోగలదా మిత్రమా!

దుఃఖం పొంగివస్తోంది.

కన్నీరు కంటి అంచులను దాటబోతోంది ఆపేస్తున్నా...

నేను వ్రాసిన ఈ ప్రేమలేఖ గాలికి రెపరెపలాడుతూ, నన్ను వెక్కిరించేలా చేయకు. అలా చేయలేవనే

నమ్ముతూ....

-నీ మాధురి

ఓ క్షణం...

నాలోని అణువణువునా స్పందనల సుడిగుండాలను సృష్టించిన క్షణం..

మాధురితో గడిపిన కోటి కోటి జ్ఞాపకాలన్నీ దృశ్యాలు దృశ్యాలుగా ఒకే ఫ్రేంలో స్తంభించిపోయిన క్షణం....

హృదయాంతరాల్లో సుతిమెత్తగా, సున్నితంగా, అనుభవాలజ్ఞాపకాలు మనసు అరలను తాకుతుంటే,పిడికెడు గుండెలో ప్రకంపనలు...

ఎనలేని ప్రకంపనలు....

అప్పట్లో అంటే ఏడేళ్ల క్రితం....

ఎం.ఎస్.సి. చదువు పూర్తి అయినాక, ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూచున్న రోజుల్లో ...ఎదురింట్లోకి వాళ్ల చుట్టాలమ్మాయి మాధురి వచ్చింది.

ఆంటీ మా అమ్మగారితో చెప్తోంటే విన్నాను తనపేరు. ఓనెల రోజులు ఉంటుందంట.

రోజుకోసారైనా మా ఇంటికొచ్చేది. రోజూ, వీక్లీబుక్స్, నవలలు నన్ను అడిగి తీసుకెళ్లేది. ఓ పదిరోజుల తర్వాత రోజుకు రెండు,మూడుసార్లు రావటం మొదలుపెట్టింది.

అలా వారం రోజులు...తర్వాత రోజంతా మాఇంట్లోనే వుండేది. మా డ్రాయింగ్ రూంలో సోఫాపై కూచుని రోజంతా గడిపేసేది. తీసుకెళ్లిన వీక్లీ బుక్స్ తర్వాతి రోజునే తెచ్చేసేది. ఒకసారి అనుమానంవచ్చి అడిగాను.

"మాధురీ! నువ్వు ఇంచుమించు రోజంతా మాఇంట్లోనే వుంటున్నావుకదా! మరి వీక్లీబుక్స్ ఎప్పుడు చదువుతున్నావు?"

"వీక్లీ బుక్స్ చదవటం లేదు" అంది.

"అయితే మరెందుకు తీసుకు వెళ్తున్నావు?"అడిగాను.

"ఒకసారి నేను రిటర్న్ చేసిన బుక్స్ పేజీలు చూడు తెలుస్తుంది"అంది.

తను రిటర్న్ చేసిన వీక్లీబుక్స్ తీసి పేజీలు పరిశీలించాను. ప్రతీ పేజీనిండా ఐలవ్ యు...సోమచ్....నీ మాధురి. ఏ పేజీ చూసినా ....అవే పదాలు. మతిపోయింది నాకు.

ఇంకో రెండురోజుల తర్వాత ...పక్కింటి అమ్మాయి పెళ్లి గోపాల్పూర్లో. పెళ్లివారు పెళ్లికి వెళ్లే వాళ్లనందరినీ బస్లో గోపాల్పూర్ తీసుకువెళుతున్నారు. మా ఇంటి తరఫున నన్ను పంపించారు మా పేరెంట్స్.

అందరం బస్లో వెళ్లాం. సాయంకాలం ఐదు గంటలకు గోపాల్పూర్ చేరుకున్నాం. లగ్నం రాత్రి ఒంటి గంటకు.

గోపాల్పూర్లో బీచ్ పక్కనే ఒక చిన్న బంగ్లాను పెళ్లివారి విడిదిగా ఇచ్చారు. అందరూ ఎవరి హడావుడిలో వారు వున్నారు.

మాధురి నా దగ్గరికి వచ్చి 'నీతో మాట్లాడాలి' అంటూ బీచ్కు తీసుకుపోయింది. నాకైతే వెళ్లాలనిపించకపోయినా, రాను అనటానికి కారణం ఏదీ చెప్పలేక తనతో బీచ్కు వెళ్లాను.

ఇద్దరం సరుగుడు చెట్లకింద కూచున్నాం. సూర్యుడు ఫేడవుట్ అయిపోయాడు ఈరోజుకి నా డ్యూటీ అయిపోయింది అనుకుంటూ, కొండలచాటుకు పోయాడు.

ఎదురుగా సముద్రం....నీలి సముద్రం.

సముద్రంలోని కెరటాలు ఉవ్వెత్తున లేచి అణచిపోతున్నాయి పూలు వికసించి రాలిపోతున్నట్లుగా.

దూరంగా..అక్కడక్కడా చిన్న పిల్లలు కట్టిన ఇసుగూళ్లు. వాటిని చిదమకుండా వదిలేసి వెళ్లిపోయినట్లుంది. మొక్కజొన్న పొత్తు కాల్చే కమ్మని వాసన తగిలి అటువైపు చూసాను. పది అడుగుల దూరంలో బండి మీద అమ్ముతున్నారు. నేను మొక్కజొన్న పొత్తుల వేపు చూడటం గమనించినట్లుంది మాధురి. తనే వెళ్లి రెండు జొన్న పొత్తులు తీసుకొచ్చి నాకోటి ఇచ్చింది.

నేను మౌనంగా జొన్నపొత్తు తింటున్నాను.

"నాతో ఎందుకు మనసువిప్పి ఫ్రీగా మాట్లాడవు? ఏదైనా మాటాడవచ్చుగా...ఎప్పుడూ ఒకటే ధోరణి...

రావటం, పోవటం, చదువుకోవటం, భోజనం చేయటం, నిద్రపోవటం....

నన్ను ఎప్పుడూ తప్పించుకు తిరుగుతావేం? రేపు ఫిల్మ్కు వస్తావా?"

ఒక్క నిమిషం ఆలోచించి, సరేనని అన్నాను. తనెంతో ఆనందపడిపోయింది.

"చాలాథాంక్స్! ఫిల్మ్స్ చూసేవాళ్లంటే నాకు అసహ్యం. ఎందుకంటే వాళ్లు ఊహాలోకంలో విహరించే వాళ్లలా కనిపిస్తారని అంటావేమో అనుకున్నాను" అంది.

నేను సన్నగా నవ్వి,

"అదేంలేదు....ఏ ఫిల్మ్కి?"

" స్లీపింగ్ విత్ ది ఎనిమీ" అంది.

"ఇండీసెంట్ ప్రపోజల్. ఇంకే సినిమాలూ నచ్చవా నీకు?" అన్నాను రవంత చిరాగ్గా.

"సరే! యు ఓన్లీ లవ్ ట్వాయిస్" అంది మాధురి.

"బాండ్ మూవీస్ అంటే నాకు బోర్"

తను చిత్రంగా చూసి,ఫిల్మ్ అంటే ఎంటర్టైన్మెంట్. బాండ్ ఫిల్మ్కి మించిన ఎంటర్టైన్మెంట్ ఏముంటుంది?" అంది.

నేనేమీ సమాధానమీయలేదు. జొన్నపొత్తు పూర్తిగా తినేశాను. మాధురి తను తినని తన జొన్నపొత్తుని నాకే ఇచ్చేసింది తినమని.

నవ్వుతూ తనిచ్చిన జొన్నపొత్తునీ తింటూ, తన మాటలు వింటున్నాను. బాండ్ ఫిల్మ్స్ రిచ్నెస్ గురించీ, యండమూరి వీరేంద్రనాథ్ భావుకత గురించి, కె.వి. మహదేవన్ మ్యూజిక్ గురించీ ...ఎన్నో కబుర్లు...ఎన్నో విషయాలు...కబుర్లు-కబుర్లుగా చెప్పింది.

'మా ఇంటికోసారి రాకూడదా' అంది.

మళ్లీ గీతాంజలి గురించీ, పికాసో గురించీ ఎన్నో విషయాలు చెప్పింది.

"నువ్వు ఏమీ మాట్లాడటంలేదు. అన్నీ నేనే మాట్లాడుతున్నాను. నీకన్నీ తెలుసు. కళాత్మక అభిరుచులెన్నో వున్నాయి నీకు" అంది కళ్లల్లోకి చూస్తూ.

నేను నవ్వి వూరుకున్నాను.

"ఇన్నింటిద్వారా పొందగలిగే అనుభూతికన్నా, ఆనందంకన్నా ఎన్నోవేల రెట్లు ఆనందం నేను నీ కళ్లలోకి చూస్తున్నప్పుడు పొందుతున్నాను. పారాణి పాదాలు, గోరింట చేతులు, కస్తూరి తిలకం...ఇవన్నీ నాకు లేకపోయినా భావుకుడు, రచయిత వాటిని నీకందివ్వగలడు." అంది మాధురి.

తనువు తొలిసారిగా పులకరించింది. మాధురి కళ్లల్లో అంతవరకూ కనిపించని అమాయకత్వం కనిపించింది.

ఒడ్డునున్న పడవపై కూర్చుని తను మాటాడుతోంది. చంద్రుడు మీగడ తేరిన పాలగిన్నెలా వున్నాడు. చుట్టూ వెన్నెల పహరా కాస్తోంది, పాలరాయిలా పరచుకుని. మేము సరుగుడు చెట్లకింద వుండటంవల్ల మసగ్గా వుంది. చెట్ల గుబురుల్లోంచి అక్కడక్కడా వెన్నెల చీల్చుకుని కిందకు పడుతోంది. అక్కడక్కడా మిణుగురు పురుగులు ఎగుర్తూ ఎంతో అందంగా కన్పిస్తున్నాయి. నక్షత్రాలు పెద్దవైనాయి. ఆకాశంలో చంద్రుడు వెలిగిపోతున్నాడు అందంగా.చెట్లగుబురుల్లో అక్కడక్కడా పక్షులకువకువలు వినిపిస్తున్నాయి. ...మాధురి కళ్లలో మసక వెలుతురులో అర్థంకాని ఆరాధన...

ఇద్దరం సరుగుడు చెట్లకింద కూచున్నాం. సూర్యుడు ఫేడవుట్ అయిపోయాడు ఈరోజుకి నా డ్యూటీ అయిపోయింది అనుకుంటూ, కొండలచాటుకు పోయాడు. ఎదురుగా సముద్రం....నీలి సముద్రం. సముద్రంలోని కెరటాలు ఉవ్వెత్తున లేచి అణచిపోతున్నాయి పూలు వికసించి రాలిపోతున్నట్లుగా. దూరంగా..అక్కడక్కడా చిన్న పిల్లలు కట్టిన ఇసుగూళ్లు. వాటిని చిదమకుండా వదిలేసి వెళ్లిపోయినట్లుంది.



పిచ్చి ఆరాధనా...?

ఏమో...ఏదో వుంది మాధురి కళ్లలో.

తన విశాలమైన నేత్రాలలో ఎనలేని భావాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. పడవ దిగేటపుడు మాధురి పాదానికున్న మువ్వలు పడవ మేకుకు తగులుకున్నాయి. మాధురి కాలు విదిలించింది. వెండి మువ్వలు తెగి, మధురమైన శబ్దంతో జలజలమంటూ ఇసుకపై రాలిపడ్డాయి. అన్నింటినీ, ఒక్కటికూడా పోకుండా ఏరి మాధురి దోసిట్లో పోసాను.

వాటిని తను అందుకుంటుండగా చూసాను.

మాధురి మొహం నారింజ రంగులో వెలిగిపోతోంది. అకస్మాత్తుగా కనురెప్పలు మూసి నా పెదాలపై తన పెదాలుంచి, నిమిషం సేపు మర్చిపోలేని జ్ఞాపకాలను కలుగజేస్తూ-

"ఐలవ్యు...సోమచ్..."అంది.

నా మనసునిండా ఆలోచనలు..గజిబిజి ఆలోచనలు...

చాలాసేపు మాధురి గురించే....

ఎదురుగా ఇసుక తిన్నెపై మాధురి.

మహారాణిలా కూచుంది. ఖరీదైన పట్టుచీరలో ధగధగా మెరిసిపోతోంది దంతపు బొమ్మలా.

మెడలో ఒంటిపేట ముత్యాల

దండని మెలిక వేసిన నల్లపూసల బంగారుతాడు,
చెవులకు నెమలి కమ్మలూ,
బొద్దిగావున్న చేతుల్లో ఎడమచేతికి నల్లని బెల్ట్ కట్టిన క్వార్ట్జ్ వాచ్, తీర్చిదిద్దిన కనుబొమ్మలూ,
విసనకర్రలాంటి కనురెప్పలూ, మూర్తీభవించిన సౌందర్యరాశిలా మాధురి-
కొన్ని క్షణాలు తననే చూస్తూ వుండిపోయాను.
చాలా...చాలాసేపటికి,
అంటే టైం పన్నెండు గంటలై వుంటుంది. లేచి పందిరి దగ్గరకి వెళ్లాం. వెళ్లేసరికి, పెళ్లికూతురి ఊరేగింపు జరుగుతోంది. పల్లకీముందు చాలామంది ట్యూబ్‌లైట్లు పట్టుకుని నడుస్తూ వున్నారు. వెనుకగా, బ్యాటరీదిమ్మ వున్న రిక్షా మెల్లగా కదుల్తోంది. ఎవరి హడావిడిలో వారున్నారు. లైట్స్ పట్టుకున్నవాళ్లు రెండు వరుసల్లో నడుస్తున్నారు. వాళ్లమధ్య బ్యాండ్ పార్టీ....వెనుకగా పెళ్లి వారి బంధువులు.... నిదానంగా నడుస్తున్నారు.
రిక్షా వెనక మరికొంతమంది కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. మమ్మల్ని ఎవరూ గుర్తుపట్టినట్టు లేదు. రాత్రి రెండుగంటలయ్యేటప్పటికి పెళ్లితంతు పూర్తయింది. పెళ్లిపందిట్లో నన్నే చూస్తూ కూచుంది మౌనంగా.
పెళ్లి జరిగిన మూడోరోజు పెళ్లికూతురింటికి పెళ్లికొడుకు రావాలి. తోడుగా మాధురి వుండిపోయింది. గోపాల్‌పూర్‌లో నాకో ఫ్రెండుంటే నేనూ వుండిపోయాను. అయితే నేను గోపాల్‌పూర్‌లో వుండిపోవటం యాక్సిడెంటల్‌గానే జరిగింది.
పెళ్లి అయిన రోజున రాత్రి మాకిచ్చిన బంగ్లాలోనే పడుకున్నాం అందరమూ. ఎందుకో తెలియదుగాని, ఆ రాత్రంతా నిద్రపట్టలేదు.
మాధురి గురించి ఆలోచనలే ఎక్కువ.

*****

గోపాల్‌పూర్‌లో....
రెండోరోజు సాయంకాలం బీచ్‌కు వెళ్లాను.
ముందురోజు మేము కూచున్న చోటే మాధురి కూచుని వుంది. నేను రావటం మాధురి చూసింది.
మాధురి కళ్లల్లో ఏదో తృప్తి కనిపిస్తోంది. ఇన్నాళ్లూ కలగా వున్న భావన నిజం అయిందన్న విజయగర్వం తాలూకు కాంతి కళ్లనిండా....
"మధూ.."

"మాధురీ! నీకో విషయం చెప్పాలి...నాకు క్రిందటి నెలే పెళ్లి నిశ్చయమైంది. లక్ష రూపాయలు కట్నం, బోలెడంత బంగారం, ఒక మామిడితోట ఇస్తున్నారు. వచ్చే నెలలోనే ముహూర్తం...."
నా మాటలు పూర్తికాలేదు. మాధురి కళ్లల్లో కన్నీటి వర్షం.

అక్కడ ఇక్కడ ఇద్దరి మధ్య ఘనీభవించిన నిశ్శబ్దాన్ని ఆమె పిలుపు చీల్చింది.
"మధూ..." అంది మళ్లీ.
ఆమె కంఠం సంగీత రసధునిలా వినిపించింది.
"ఏమిటో చెప్పు" అన్నట్లుగా తలెగరేశాను.
"నామీద అలక సాగిస్తున్నావా?" అంటూ
తన సుతిమెత్తని చేతులతో నన్ను దగ్గరకు తీసుకుంది మనసు-మమతలాగా.
"నా వూహలను కలలుగా మిగిల్చెయ్యకు మధూ. వాటిని నిజం చెయ్యి"అంది మళ్లీ అభ్యర్థన పూర్వకంగా.
తల తిప్పేలోగా,
నా తలని తన ఛాతిలో దాచుకుని వెక్కివెక్కి ఏడ్చింది. ఇంతకాలమూ, ఆవేదనతో శూన్యమైన ఆలోచనలను పోషించిన కన్నీళ్లు నా ఛాతీని, షర్టుని తడిపేస్తున్నాయి. కళ్లు నీళ్లతో తెరలు కట్టాయి.
దూరంగా ముదురు నీలంరంగు సముద్రపునీరు లేత నీలం రంగులోని ఆకాశాన్ని ముద్దుపెట్టుకున్నట్లుగా వుంది.
నాలో కోటి...కోటి ఆలోచనలు...ప్రవాహంలా...
ఇంతలో దూరంగా ఏదోగోల విన్పించి, జనం గుమిగూడిన చోటుకు ఇద్దరం వెళ్లాం.
అక్కడ రెండు శవాలు....
వారు ప్రేమికులని, ఈ తీరానికి, ఈ సముద్రానికి, అక్కడి వాళ్లకు తెలిసినట్లుంది.
"వేర్వేరు కులాలవాళ్లుకదా, ఇంట్లో అంగీకరించక పోయి వుంటారు. అందుకే ఇద్దరూ కలసి చనిపోయారు. అమర ప్రేమికులు...భగ్న ప్రేమికులు...పిరికి ప్రేమికులు...."ఇలా అక్కడి జెస్తవాళ్లు మాట్లాడుకుంటున్నారు.
కాస్సేపు మౌనం.
మళ్లీ ఇసుకతిన్నెపై కొద్దిసేపు కూచున్నాం. అక్కడున్నంతసేపూ నన్నే చూస్తూ గడిపింది.

*****

తరువాతి రోజు సాయంత్రం...
నేను సరుగుడు చెట్లచాటునుండి మాధురిని గమనిస్తున్నాను. ఆమె కూర్చోలేక, అసహనంగా అటూ, ఇటూ పిచ్చిగా పచార్లు చేస్తోంది. ఆమె ఎడారిలో ప్రయాణీకుడు ఒయాసిస్సు కోసం తిరుగుతున్నట్టు అన్పించి నేను నవ్వుకున్నాను. కొద్దిసేపు చెట్లవెనకే వుండి బయటకు వచ్చి మాధురి ఎదురుగా నిలుచున్నాను. మాధురి కళ్లల్లో కోటికాంతులు.
'ఈరోజు ఆమెను ఏడిపించాలి'అని మనసులో అనుకున్నాను. ఇంతలో ఆమె వచ్చి నా ఎదపై వాలిపోయింది.
ఎంతో తృప్తిగా నిట్టూర్చి మరింత గట్టిగా కౌగలించుకుంది. ఎన్నో ముద్దులు పెట్టింది. 'ఇది మూగప్రేమా?' అనుకున్నాను మనసులో.
తలెత్తి నన్ను చూసి, కనురెప్పలు టపటపలాడించింది. తన కనుబొమలు, వొంపులు, విరిచినట్లున్న ఇంద్రధనుస్సును గుర్తుకుతెచ్చాయి.
"మాధురీ! నీకో విషయం చెప్పాలి...
నాకు క్రిందటి నెలే పెళ్లి నిశ్చయమైంది. లక్ష రూపాయలు కట్నం, బోలెడంత బంగారం, ఒక మామిడితోట ఇస్తున్నారు. వచ్చే నెలలోనే ముహూర్తం...."
నా మాటలు పూర్తికాలేదు.
మాధురి కళ్లల్లో కన్నీటి వర్షం. పమిటి చెంగు తడిసిపోయింది. నానుండి దూరం జరిగింది.
అప్పటికే నాగుండె తరుక్కుపోయింది.ఆమె ఏడుస్తూ

పెళ్లికూతురి ఊరేగింపు జరుగుతోంది. పల్లకీముందు చాలా మంది ట్యూబ్‌లైట్లు పట్టుకుని నడుస్తూ వున్నారు. వెనుకగా, బ్యాటరీ దిమ్మ వున్న రిక్షా మెల్లగా కదుల్తోంది. ఎవరి హడావిడిలో వారున్నారు. లైట్స్ పట్టుకున్నవాళ్లు రెండు వరుసల్లో నడుస్తున్నారు.

వెళ్లిపోయింది.
"మాధురీ..."అంటూ రెండుసార్లు అప్రయత్నంగా పిలిచాను. అయితే తను వెనక్కి తిరిగి చూడకుండా వెళ్లిపోయింది.
'ఎందుకు జోక్ చేసాను' అని బాధ పడుతూ వెనక్కి తిరిగాను. ఆరోజు రాత్రి మాధురితో మాట్లాడదామని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇళ్లంతా పెళ్లి చుట్టాలతో నిండి పోయింది. పెళ్లికొచ్చిన చుట్టాలు ఒక్కొక్కళ్లూ వెళ్లిపోతున్నారు.

*****

ఆ తరువాతి రోజు సాయంత్రం ఐదుగంటలకు బీచ్‌కు వెళ్లాను. రోజూ మేం కూర్చున్న చోటుకు వెళ్లిచుట్టూ చూసాను.
కొద్దిదూరంలో జనం గుమిగూడి వున్నారు. పరుగుపరుగున అక్కడికి వెళ్లిచూసాను. కళ్లు బైర్లు కమ్మినట్లయింది. ఓ మంచుబాణం నా శరీరంలోకి దూసుకుపోయినట్లయింది.
గుండెలో లబ్‌డబ్ శబ్దం....ఎక్కువైంది. చుట్టూవున్న వాళ్లమాటలు ఏమీ వినిపించటంలేదు. చుట్టూ సముద్రపు హోరు.
ఎదురుగా....ఇసుకపై మాధురి.
మాధురి చూపులు శూన్యంలోకి.....ఈలోగా నల్లనల్లని మబ్బులు ఆకాశంలో ప్రత్యక్షమైనాయి. చుట్టూ ఈదురుగాలి ఈలలు...ముందు మెల్లగా....క్రమక్రమంగా విజృంభించాయి. రెండు నిమిషాల తర్వాత హోరుమంటూ...వర్షం మొదలైంది.
నా గుండె ఎడారిలో రేగిన ఇసుక తుఫాను....
నింగినుండి తెగిపడిన ఒంటరి తారకలా ఎదురుగా మాధురి....
సినిమాల్లో శోకదృశ్యాలు చూసి,చూసి....నాన్సెన్స్.... బ్లడీ సెంటిమెంట్స్....అని పెదవి విరిచే నేను....
ఒక సినిమా కథలాంటి సన్నివేశం నా జీవితంలో చూస్తానని కలలోనైనా ఊహించలేదు.
చేసేదేమీ లేక నిరాశగా, నిస్పృహతో వెనుదిరిగాను.
కన్నీటి పొరలను దాటుతున్న మసక....మసక చూపులు....
పైనుండి కుండపోతగా వర్షం...
ముందున్న దేదీ కనిపించడంలేదు...